# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
# సూర్య

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



బుధవారం 03 ఏప్రిల్ 2024, పేజీలు 10


## ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల స్నేహపూర్వకంగా మెదులుతూ మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 2 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది స్నేహపూర్వకంగా మెదులుతూ మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాంతో కలిసి ఆకస్మిక తనిఖీ చేసి ఆసుపత్రిలోని పలు వార్డులు, రిజిస్టర్లు, రికార్డులు, మందుల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రులకు వచ్చే రోగుల పట్ల మానవత్వం కలిగి ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. తరువాయి 2లో



## జిల్లాలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,02 ఏప్రిల్, సూర్య మేజర్ న్యూస్ :**



వేసవి అయినందున జిల్లాలో త్రాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, ప్రత్యేక ఉప పాలనాధికారి (ఎల్.ఎ., ఆర్&ఆర్) డి.చంద్రకళ, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా? జి.సి. సుబ్బారాయుడులతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మండల పంచాయతీ అధికారులు, గ్రామ ప్రత్యేక అధికారులతో త్రాగునీటి సరఫరా, వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు, వడదెబ్బల నియంత్రణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు నిరంతర త్రాగునీటి సరఫరా కొరకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, మండల, గ్రామ, వార్డు స్థాయిలలో ప్రత్యేక అధికారులను నియమించి, అవసరమైన కార్యచరణ రూపొందించి చేతిపంపులు, బోర్వెల్ల మరమ్మత్తులను చేపట్టడం జరిగిందని, ఇంకా సమస్యలు ఉన్న వాటిపై దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా చూడాలని, పైప్లైన్ల లీకేజీలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తరువాయి...2లో

## త్రాగు నీటి సమస్య ఉన్నచోట ట్యాంకర్స్ ద్వారా నీటిని సరఫరా చేయాలి

**- గ్రామాలలోని ప్రజలు బావుల దగ్గరికి వెళ్లకుండా వారి ఇంటివద్దే నీటిని సరఫరా చేయాలి - సమ్మర్ యాక్షన్ ప్లాన్ రెండు రోజుల్లో పూర్తి చేయాలి - అమ్మ ఆదర్శ పాఠశాల కమిటిచే ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులకు సంబంధించిన పనులను జున్ 10 లోగా పూర్తి చేయాలి - స్కూల్ డ్రెస్ మేజర్మెంట్ వారం లోగా పూర్తి చేయాలి - లేబర్ మొబలైజేషన్, పోస్టల్ పేమెంట్, పిఎంఎస్‌కె వర్క్స్, నర్సరీల పై సమీక్షించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా** తరువాయి...8లో



## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు నిందితుల అరెస్ట్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 2, సూర్య మేజర్ న్యూస్:**



బెల్లంపల్లి పరిసర ప్రాంతాల్లో, బెల్లంపల్లి పట్టణానికి చెందిన నలుగురు యువకులు గత కొద్ది కాలంగా 1) లింగాల యశ్వంత్, 2)తోట మనిదీప్, 3) నవీద్ మరియు 4)ముజ్జు అనే వారు చెడు అలవాట్లకి అలవాటు పడి గత కొద్ది రోజులుగా మహారాష్ట్ర లోని చంద్రపూర్ మరియు బల్లర్శా పట్టననలలో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుండి పెద్ద ఎత్తున గంజాయి తక్కువ ధరకి కొని తీసుకు వచ్చి బెల్లంపల్లి లోని యువతకి ఎక్కువ ధరకి అమ్ముకుని లాభాన్ని పొందుతూ జీవితాన్ని విలాసవంతంగా గడపడానికి అలవాటు పడినారు. అదే క్రమంలో నాడు చంద్రపూర్ మహారాష్ట్ర కి నలుగురు కలసి వెళ్లి గంజాయి కొని తీసుకుని వచ్చి, యశ్వంత్ మరియు మనిదీప్ లు 1100 గ్రాముల గంజాయి అమ్మడానికి కొత్త బస్ స్టాండ్ చేరువలో కి ఒక కవర్ లో పట్టుకుని రాగ పెట్రోలింగ్ చేసే సిబ్బంది యస్. ఐ రమేష్ నిందితులని పట్టుకున్నారు. వారి పై కేసు నమోద్ చేసి రిమాండ్ కి తరలించానైనది. ఈసందర్భంగా మంచిర్యాల డీసీపీ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకి ఆకర్షితులు కాకుండా సత్ప్రవర్తన కలిగి బంగారు భవిత కోసం శ్రమించాలని, సంఘవిద్రోహ చర్యల పై, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలిసు వారి నిఘా ఎల్లప్పుడూ ఉంటుంది. చట్ట వ్యతిరేఖ పనులు చేసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు అని చట్ట పరంగా కఠిన చెర్యలు తీసుకోబడును అని డీసీపీ హెచ్చరించారు.

సూర్య www.suryaa.com

బుధవారం 03 ఏప్రిల్ 2024

## ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల స్నేహపూర్వకంగా మెదులుతూ మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

( మొదటి పేజీ తరువాయి )



రోగులకు అందుబాటులో ఉంటూ వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా సేవలు అందించాలని, ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, వేసవి ఉష్ణోగ్రత అధికంగా ఉన్నందున ప్రజలు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో వడదెబ్బకు గురైన బాధితులకు సరైన చికిత్స అందించాలని, ఇందుకు అవసరమైన ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పని ప్రదేశాలు, వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు ఉష్ణోగ్రత తక్కువగా ఉన్న సమయాలలో త్వరగా పనులు పూర్తిచేసుకుని ఇంటికి తిరిగి వచ్చే విధంగా అవగాహన కల్పించాలని, బయటికి వెళ్లే ముందు తప్పనిసరిగా ఎండ వేడిమి నుండి రక్షణగా



గొడుగులు, మాస్క్, టోపీలు వినియోగించేలా తెలియజేయాలని తెలిపారు. ఆసుపత్రిలోని వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది విధులలో సమయపాలన ఖచ్చితంగా పాటించాలని, ఆసుపత్రిలోని రిజిస్టర్లు, రికార్డులలో ఎప్పటికప్పుడు వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో నిర్మిస్తున్న అదనపు గదుల నిర్మాణాన్ని పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి పూర్తిచేసే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం కాగజ్ నగర్ మండలంలోని ఈస్గాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి సందర్శించి ఆసుపత్రి రిజిస్టర్లు, మందు నిల్వల రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రి సిబ్బంది, ఆశ కార్యకర్తలతో వేసవి ఉష్ణోగ్రత, అందించవలసిన వైద్య సేవలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు తమ పరిధిలో ప్రజలకు వేసవి ఉష్ణోగ్రత, వడదెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలు, వడదెబ్బ బాధితులకు అందించే చికిత్సలపై వివరించాలని, ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయాలలో బయటకు రాకుండా అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 2 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికలలో విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది బాధ్యతగా వ్యవహరించి జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని బూరుగూడలో గల డా. రాజేంద్రప్రసాద్ బి.ఈడి. కళాశాలలో పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), సిర్పూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దీపక్ తివారి, రాజస్వ మండల అధికారి సురేష్, తాసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు పోలింగ్ రోజు, ముందు రోజు చేపట్టవలసిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు అందించే శిక్షణ ముఖ్యమైనదని, మాస్టర్ ట్రైనర్లు ప్రతి అంశాన్ని అధికారులకు క్షుణ్ణంగా వివరించాలని తెలిపారు. పి. ఓ. డైరీ, 17సి, ఈ.వి.ఎం., వి. వి. ప్యాట్లపై ఎన్నికల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల పట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. శిక్షణ తరగతులలో మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను ప్రతి ఒక్కరూ ఏకాగ్రతతో నేర్చుకొని విధులలో ఈ అంశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ రోజున ఏదైనా సమస్య తలెత్తినట్లయితే వెంటనే సెక్టోరల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని, విధులలో ఏవైనా అనుమానాలు ఉన్నట్లయితే శిక్షణ తరగతులలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగం కోసం ఫారం 12ను తప్పనిసరిగా నింపి సమర్పించాలని, పోలింగ్ ప్రక్రియలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ముందుగానే చేరుకొని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను కేటాయించిన ప్రకారంగా సరి చూసుకోవాలని తెలిపారు. ఈ నెల 18న గెజిట్ నోటిఫికేషన్ విడుదల అయిన నాటి నుండి మే 13న పోలింగ్, జూన్ 4వ తేదీన కౌంటింగ్ పూర్తయ్యే వరకు అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ కేంద్రాలలో వేసవి దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తి సౌకర్యాలను కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం మాస్టర్ ట్రైనర్లు, పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి..జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



( మొదటి పేజీ తరువాయి )

బోర్వెల్లు,నల్లా కనెక్షన్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయలేని ప్రాంతాలకు ప్రత్యామ్నాయ పద్ధతిలో వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో నీటి సరఫరా లేని ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.త్రాగునీటి సరఫరాకు ప్రాధాన్యత ఇస్తూ ప్రతి రోజు పర్యవేక్షించాలని తెలిపారు.నీటి సరఫరాకు అవకాశం లేని ప్రాంతాలలో వ్యవసాయ బోరుబావులు, ఎండిపోని త్రాగునీటి బోరుబావులను అద్దెకు తీసుకొని త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని,మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని గ్రామాలను విధిగా సందర్శిస్తూ సమస్యలపై అధికారులకు సమాచారం అందించి పరిష్కారం దిశగా కృషి చేయాలి తెలిపారు. జిల్లాలో కేటాయించబడిన 262 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈ నెల 5వ తేదీలోగా పూర్తి స్థాయిలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని,ఇందులో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు 105, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 130, డి.సి.ఎం.ఎస్.కు 27 కొనుగోలు కేంద్రాలను కేటాయించడం జరిగిందని,మండల ప్రత్యేక అధికారులు,వ్యవసాయ అధికారులు,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సమన్వయంతో పని చేసి వరిధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించాలని తెలిపారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం నీడ,త్రాగునీరు,ఓ.ఆర్.ఎస్. సౌకర్యాల కల్పనతో పాటు ఎలక్ట్రానిక్ కాంటా,గన్నీ సంచులు,టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని,సి.ఎం.ఆర్. ప్రక్రియలో భాగంగా రా రైస్ మిల్లులు ప్రతి రోజు 1ఎ.సి.కె.,బాయిల్డ్ రైస్ మిల్లులు 2 ఎ.సి.కె. పూర్తి చేసేలా చర్యలు తీసుకొని 2023-24 ఖరీఫ్ సంబంధిత లక్ష్యాన్ని త్వరగాపూర్తి చేయాలని తెలిపారు.జిల్లా సరిహద్దులలో చెక్‌పోస్టుల వద్ద వరిధాన్యం పొరుగు రాష్ట్రాల నుండి జిల్లాలోనికి రాకుండా,జిల్లా నుండి బియ్యం పొరుగు రాష్ట్రాలకు తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతుల నుండి నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగింగ్ కలిగిన రైస్ మిల్లులకు వాటి సామర్థ్యానికి అనుగుణంగా తరలించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. వేసవికాలం అయినందున వడగాలులతో ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా తీసుకోవలసిన ముందు జాగ్రత్తలు, వడదెబ్బకు గురైన వారు పాటించవలసిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వడదెబ్బ బాధితులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. వడదెబ్బకు గురైన వారికి వెంటనే ప్రథమ చికిత్స అందించి సమీపంలోని ఆసుపత్రికి తరలించాలని తెలిపారు.వడదెబ్బ నుండి రక్షించుకునేందుకు సరిపడా నీటిని త్రాగాలని,సూర్యరశ్మి నేరుగా పడకుండా గొడుగులు, టోపీలు,కళ్లజోళ్ళు,సరైన వస్త్రాలు ధరించాలని,ఎండ తీవ్రత అధికంగా కలిగిన మధ్యాహ్నం 12 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల మధ్య నీడ ప్రదేశాలలో ఉండటం చేయాలని,ఎండలో పని చేయడం,ఆటలు ఆడటం,ఎండలో నిలిపి ఉంచిన వాహనాలలో ఉండటం,మద్యం,చల్లని పానీయాలు ఇతర హాని కలిగించే ద్రవ,ఘన పదార్థాలు తీసుకోవడం,చెప్పులు లేకుండా బయట నడవటం వంటివిచేయకూడదనిప్రజలందరికీతెలిసేలా వివరించాలనితెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపట్టే పనుల ప్రదేశాలలో ఉపాధి కూలీలకు నీడ, త్రాగునీరు, ఓ.ఆర్.ఎస్., మెడికల్ కిట్లు ఇతరత్రా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.ఎండ తీవ్రత తక్కువగా ఉన్న ఉదయం,సాయంత్రం వేళలలో పనులు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. అనంతరం ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన వడదెబ్బ సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# జిల్లాలో అరుదైన గుడ్ల గూబ జంట

**అదిలాబాద్ రూరల్,ఏప్రిల్02,సూర్య మేజర్ న్యూస్**

అదిలాబాద్ జిల్లాలో అరుదైన మోటిల్డ్ వుడ్ ఔల్ గుడ్ల గూబ జంట









కనువిందు చేస్తుంది. జిల్లాకు చెందిన వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ మంగళవారం ఉదయం జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులో తన కెమెరాలో బంధించి గుర్తించగా వెంటనే అటవీశాఖ యెఫ్ ఆర్ ఓ గులాబ్ సింగ్ ఈ విషయం పై స్వయంగా తెలుసుకునేందుకు అక్కడికి వెళ్లి స్వయంగా కృష్ణ కెమెరా లో ఫోటో తీసి దానిని అరుదైన గుడ్ల గుబలు గా నిర్ధారించారు. ఇవి దట్టమైన అడవుల్లో ఉంటాయని ఇవి 14 నుంచి18 అంగుళాల ఎత్తులో ఉండి 2 పౌండ్ల బరువు కలిగి, నల్లటి పెద్ద పెద్ద కళ్ళు కలిగి గోధుమ తెలుపు ఎరుపు రంగుల్లో ఉండి చెట్ల బెరడు రంగుల్లో కలిసిపోయి ఎవరు గుర్తు పట్టకుండా ఉంటుందని ఇవి ఇక్కడికి రావడం ఆనందంగా ఉందని ఇటు వంటి గుడ్ల గూబలు కనబడడం చాలా అరుదు అని అన్నారు.వీటిని కాపాడేందుకు తగు చర్యలు తీసుకుంటామని గులాబ్ సింగ్ తెలిపారు. వీటిని గుర్తించిన కృష్ణను అభినందించారు.

# బెల్లంపల్లి వాసి గజెల్లి మోహన్ కు నంది పురస్కారం

**- 30 ఏళ్లుగా చేస్తున్న సేవలకు గాను గుర్తింపు - శిఖర ఆర్ట్స్ సంస్థ ఆధ్వర్యంలో పురస్కారానికి ఎంపిక - హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ప్రదానం**

**బెల్లంపల్లి, ఏప్రిల్ 2, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని బాబు క్యాంపు బస్తీకి చెందిన సామాజిక సేవా కార్యకర్త గజెల్లి మోహన్ కు ప్రతిష్టాత్మక నంది పురస్కారం దక్కింది. శిఖర ఆర్ట్స్ సంస్థ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో సేవలందిస్తున్న వారికి ఈ పురస్కారాలను అందిస్తున్నారు. ఈ మేరకు గత 30 ఏళ్లుగా బెల్లంపల్లి పట్టణంలో విశిష్ట సేవలు అందిస్తున్న మోహన్ ను ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. ఈ మేరకు సోమవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో గజెల్లి మోహన్ కు నంది పురస్కారాన్ని అందజేశారు.

## మూడు దశాబ్దాల సేవకు గుర్తింపు

గజెల్లి మోహన్ బెల్లంపల్లి పట్టణంలో గత 30 సంవత్సరాలుగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గా, ప్రోగ్రామ్ ఆఫీసర్గా, సంఘమిత్ర యూత్ క్లబ్, జన విజ్ఞాన వేదిక, లోక్సత్తా, తెలంగాణ విద్యావంతుల వేదిక, టీజేఏసీ మరియు పలు స్వచ్ఛంద సేవా సంస్థలకు ప్రతినిధిగా, సలహాదారునిగా, లిగజెల్లి చారిటబుల్ ట్రస్టు నిర్వాహకునిగాలి పలు బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో ఆయన అనేక అవార్డులు పొందారు. బెస్ట్ సోషల్ వర్కర్, బెస్ట్ యూత్ అవార్డు, బెస్ట్ టీచర్ అవార్డు, బెస్ట్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అవార్డు, సిటిజన్ ఆఫ్ ఏపీ అవార్డు, బాబు జగ్జీవన్ రామ్ పురస్కారం లాంటి అనేక అవార్డులు పొందారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి

గజెల్లి మోహన్ యాంకర్ గా, అధ్యాపకునిగా, సోషల్ వర్కర్ గా, ఉద్యమకారునిగా వివిధ సంఘాలలో విభిన్న పాత్రలు పోషించారు. ఈ క్రమంలో ఈ “ఆప్త” అవార్డును గవర్నర్ ఎండి తివారి చేతుల మీదుగా అందుకున్నారు. బెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు కూడా పొందారు. 40 సార్లకు పైగా రక్తదానం చేశారు. సొంతంగా లైబ్రరీ నిర్వహణ చేపట్టారు. సామాజిక కార్యక్రమాలైన హరితహారం, అక్షరాస్యత, గుడుంబాపై అవగాహన, మూఢనమ్మకాల నిర్మూలన కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. వీటన్నిటిని పురస్కరించుకొని ఆయనను నంది పురస్కారం వరించడం పట్ల అటు కుటుంబ సభ్యులు ఇతర వివిధ సంస్థల వారు ఆయనను అభినందిస్తున్నారు. ఈ మేరకు మంగళవారం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అధ్యాపకునిగా పనిచేస్తున్న గజెల్లి మోహన్ను ప్రిన్సిపల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ అధ్యాపకుల సమక్షంలో అభినందించారు.




# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి


**జైనూర్ ఏప్రిల్ 2 సూర్య మేజర్ న్యూస్**

కొమురం అసిఫాబాద్ జిల్లా కేరమేరి మండలం కేస్లాగూడ గ్రామంలో ఘనంగా 22 వ ఆధ్యాత్మిక వార్షికోత్సవం కార్యక్రమం నిర్వహించారు. బాబా చిత్రపటానికి పూజ చేసి జెండా ఆవిష్కరించారు .అనంతరం ధ్వజారోహన భజన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ పూలజీ బాబా వారి చూపిన సన్మార్గంలో నడుస్తూ పలు రాష్ట్రాల నుంచి భక్తులు బాబా సమాధి దర్శనం కొరకు విచ్చేస్తారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం బాబా జన్మదిన వేడుకలు అధికారికంగా నిర్వహించడం అభినందనీయం అని, బాబా తనాయుడు కేశవ్ రావు ఇంగిలే కొనియాడారు. ఈ కార్యక్రమంలో ధ్యాన కేంద్ర ఆద్యుక్షుడు ఆత్రం భాగవంత్ రావు, బొడికే శ్యాంరావుగారులే, నారాయణ్ జలపాత్ మాజీ సర్పంచ్ సకడ అనక బాపురావు వాడై సోమ సకరం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బహుజన వీరుడు సర్వాయి పాపన్న వర్ధంతి

**కడెం,ఏప్రిల్ 2, సూర్య మేజర్ న్యూస్ :**



రాచరికపు వ్యవస్థ నీడలో జమీందార్లు,జాగీర్దాల అరాచకాలను సహించలేక కడుపుమండి కత్తి పట్టిన వీరుడు,దళిత,బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కడెం మండల గౌడ సంఘం నాయకులన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం కడెం మండల కేంద్రంలోని పాపన్న గౌడ్ విగ్రహం వద్ద మండల గౌడ సంఘం నాయకులు పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొగలులు, రజాకారుల ఆదిపత్యాన్ని ఎదిరించి బహుజనుల రాజ్యాధికారం కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా బహుజనులందరినీ ఏకతాటిపైకి తెచ్చి గోల్కొండ కోటపై జెండా ఎగరవేసిన యోధుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. బహుజన వాదంతో కూడిన ఆయన ఆశలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు,కులస్తులు శేఖర్ గౌడ్,రాజేశ్వర్ గౌడ్,రవీందర్ గౌడ్,దశిగౌడ్,రాజాగౌడ్,మల్లగౌడ్,నర్సాగౌడ్,బుర్ర రాజ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరులకు కార్పొరేషన్ ఏర్పాటుచేయలి..ఎమ్మెల్యే గడ్డం వినోద్కి వినతి పత్రం అందచేసిన జిల్లా అధ్యక్షులు మంజల మల్లేష్

**బెల్లంపల్లి టౌన్, ఏప్రిల్ 2 సూర్య మెజార్ న్యూస్,**

తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వడ్డెర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు.తదనంతరం జిల్లా అధ్యక్షుడు మంజల మల్లేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని వెల్లడించి ఇటీవల జరిగిన మంత్రి వర్గ సమావేశంలో 16 కులాలకు



కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డెర కులాన్ని మర్చిపోవడంపై అసంతృప్తి చెందిన వడ్డెర కులస్తులంతా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు కోసం తెలంగాణ రాష్ట్రంలోని 119 మంది ఎమ్మెల్యే మంత్రులకు వినతి పత్రాలు అందిస్తున్నామని అన్నారు.పార్టీలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు వడ్డెర్ల జీవితాలు మాత్రం మారడం లేదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి వడ్డెర కులాన్ని ఎస్టీలో చేర్చుతామని బహిరంగ సభలో ప్రకటించారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడ్డాక అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్కి వడ్డెర కులాన్ని ఎస్టిలో చేర్చాలని వడ్డెర సంఘం నాయకులు పలు సార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది,అనేక మర్లు కలెక్టర్ ఆఫీసులు అసెంబ్లీ ముట్టడి చేసినారు అయినా ఫలితం లేకుండా పోయింధి. కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో వడ్డెర కులానికి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి సరిపడా నిధులు కేటాయిస్తామని,అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలుమార్లు రాహుల్ గాంధీ వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేరుస్తామని బహిరంగ సభలో ప్రకటించారు. ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వడ్డెర్లను ఎస్టిలో చేర్చాలని అనేక సందర్భాల్లో ప్రస్తావించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వడ్డెర జీవితాలు మారుతాయని కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెరులు అండగా ఉండి ఓట్లు వేసి గెలిపించారు. ఏదేమైనప్పటికీ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు, లేనియెడల రానున్న పార్లమెంట్ ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర కులాస్తులంతా నామినేషన్ వేయడానికి సిద్ధమవుతామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఐబీ తాండూర్ మండల అధ్యక్షులు రేపాక రమేష్ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్ ప్రారంభించిన సీపీ

**మంచిర్యాల ప్రతినిధి,02ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్ :**
సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోయిన బాధితుల వెలుసుబాటు కోసం బాధితులు నేరుగా ఫిర్యాదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ రామగుండం కమిషనరేట్‌లోనే ప్రత్యేక సైబర్ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం రామగుండం కమీషనరేట్‌లో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్






అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు,బాధితులకు సత్వర సేవలు అందించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ప్రత్యేకంగా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ప్రారంభించడం జరిగింది అనిసైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో పర్యవేక్షక అధికారిగా ఏసీపీ వెంకటరమణ , ఇన్‌స్పెక్టర్ కృష్ణ మూర్తి, 01 హెచ్‌సీలు, 07 మంది కానిస్టేబుళ్లు ఉంటారు. ఈ బృందం సైబర్ బాధితులకు సత్వర సహాయం అందించడం, సైబర్ క్రైమ్ కేసులు నమోదు చేయడం, దర్యాప్తు చేయడం ,నేరస్థులను అరెస్టు చేయడం జరుగుతుంది అన్నారు. ఈ స్టేషన్‌లో రూ.లక్ష నుంచి అంతకన్నా ఎక్కువగా సైబర్ నేరాలకు గురైతే ఫిర్యాదు చేసేందుకు అవకాశం ఉంటుంది. బాధితులు చేసిన ఫిర్యాదుపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేస్తామని, రూ.లక్ష కన్నా తక్కువగా ఉన్న సైబర్ నేరాలపై బాధితులు సంబంధిత పోలీస్ స్టేషన్‌లోనే ఫిర్యాదు చేయవచ్చని సైబర్ క్రైమ్ సీపీ తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే బాధితులు 1930కి కాల్ చేయడం లేదా www.cybercrime. gov.in పోర్టల్‌లో ఫిర్యాదు చేయొచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్, సైబర్ పిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు సమస్యలపై నిర్భయంగా సంప్రదించవచ్చు

## - కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్

### - ర్యాగింగ్ ,ఈవ్టీజింగ్ కి గురి అయినట్లయితే జిల్లా షీ టీమ్ మొబైల్ నంబర్ 87126 70564 లేదా డయల్ 100 ను సంప్రదించండి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 2 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**
జిల్లాలోని మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలున్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని ఎస్పీ కే.సురేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళల రక్షణ కోసం షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు,



మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యం గా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవీటీజింగ్, ఫోక్సో, షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పై అవగాహన కార్యక్రమాల ద్వారా జిల్లాలో అవగాహన కల్పించామన్నారు. జిల్లా వ్యాప్తంగా జనవరి నెలలో షీటీంకు రెండు కేసులు నమోదు చేశామని అందులో ఒక కేసును ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశామని, మరొక కేసుకు కౌన్సిలింగ్ ఇచ్చామని,అలాగే 11 అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. చిన్న పిల్లల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫొటో లు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల చర్యలు తీసు కోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు 87126 70564, లేదా డయల్ 100కు సమాచారం. అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# మ్మెల్యే వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

## ..కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా చేర్మెన్ బాణావత్ గోవింద్ నాయక్

**ఖానాపూర్ రూరల్ ఏప్రిల్ 2 సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నమని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా చేర్మెన్ బాణావత్ గోవింద్ నాయక్ అన్నారు.మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఓటు వేసి ప్రజలు గెలిపిస్తే నిర్మల్‌కూ నెలకోసారి వచ్చి వెళ్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో పర్యటించి ప్రజల నుంచి ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల విలువ తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పతకాల విలువ అనేది ఎమ్మెల్యే కూ తెలియదు అని అన్నారు. మరోవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల చేత ఎన్నుకున్న ప్రభుత్వం అని అలాంటి ప్రజా ప్రభుత్వంను పడాకొడుతాం అనడం సిగ్గుచేటని, మహేశ్వర్ రెడ్డి యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలను అవమాన పరిచ్చారని వెంటనే ఆయన తెలంగాణ ప్రజలకు బహిరంగంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. మరోసారి కాంగ్రెస్ పార్టీనిగాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన గాని అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ సమీ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కాంపల్లి శంకర్ జన్మదిన సందర్భంగా సాయి భోజన్

**బెల్లంపల్లి టౌన్, ఏప్రిల్ 2 సూర్య మేజర్ న్యూస్,**
బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజేశ్వరి శంకర్ సహకారంతో ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్




కాంపల్లి శంకర్ జన్మదిన సందర్భంగా గర్భిణులకు బాలింతలకు, రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిధ్య, ప్రవిధ్య, త్రయాక్షర్ తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు దుర్గం మారుతి, సేవకులు, రౌతు సాయి వేల్పుల రాజేందర్, దాగం తిరుపతి, ఎండి యూసఫ్ డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, మీడియా సిబ్బంది, దాతలు ,తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

# అమరవీరుల సంస్మరణను ప్రభుత్వ అధికారికంగా నిర్వహించాలి

**ఇంద్రవెల్లి,ఏప్రిల్ 02 ,సూర్య మేజర్ న్యూస్**
ఇంద్రవెల్లి అమరవీరుల సంస్మరణ దినోత్సవం ను ప్రభుత్వ అధికారికంగా జరుపుకోవాలని తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొడప నాగేష్ డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ను ప్రభుత్వ అధికారికంగా జరపడంతో పాటు అదనంగా మరో ఏకరం భూమి కేటాయించి స్మృతి వనం ఏర్పాటు చేయాలన్నారు.ఈనెల 8న అమరవీరుల దినోత్సవ సమీక్ష సమావేశం చేయనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశానికి ఆదివాసి 9 తెగల కుల సంఘ పెద్దలు నాయకులు, ,ప్రజలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు పుర్కా బాపూరావ్ ,జిల్లా కార్యదర్శి సోయాం రాందాస్,మండల అధ్యక్షులు జుగ్నక్ భారత్,మెస్రం భారత్,రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



## యాసంగి పంట వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**పెంచికల్పేట్ ,ఏప్రిల్02,సూర్య మేజర్ న్యూస్**

పెంచికల్పేట్ మండలంలోని మాగళవారం, వ్యవసాయ సహకార శాఖ ఆధ్వర్యంలో కొండపల్లి, ఎల్లూరి కేంద్రాలలో యాసంగి వరి కొనగోలు కేంధ్రాలను ఆర్ ఐ గోపాల్,ఏ ఓ రాజులూ నాయుడు



ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఏ 1 కేటగిరి దాన్యానికి 2203 రూపాయలు, సాధారణ రకము వరికి 2183 రూపాయలుగా ధరను నిర్ణయించడం జరిగిందని,ఈ ధర ప్రకారం కొనడం జరుగుతుందని రైతులు ఈ అవకాశన్ని వినయోగించుకోవాని కోరారు. ఈ కార్యక్రమంలో సీఈఓ జక్కుల వెంకటేశం గౌడ్, సంబంధిత సిబ్బంది పర్స సంజీవ్, నారాయణ రైతులు పాల్గొన్నారు.

## జైనూర్ లో 7 లక్షల 31వేలు పట్టివేత.సీఐ అంజయ్య

**జైనూర్ ఏప్రిల్ 2 సూర్య మేజర్ న్యూస్**

రాబోయే లోక్ సభ ఎన్నికల కోడ్‌లో భాగంగా కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని ఉషగాం సమీపంలో మంగళవారం ఉదయం వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆర్టీసీ బస్సు ఉట్నూర్ నుండి ఆసిఫాబాద్ వెళ్తుండగా ఉషగాం సమీపంలోఆ బస్సును తనిఖీ చేయగా అందులో ప్రయాణిస్తున్న గరిక ముక్కు విజయకుమార్ అనేమహిళ నుండి ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకు వెళ్తున్న రూ. 7 లక్షల 31 వేల 350 లను పట్టుకున్నట్లు జైనూర్ సీఐ కే అంజయ్య తెలిపారు.ఆమహిళ నుండి పట్టుకున్న ఆ నగదు డబ్బులను జప్తు చేసి జైనూర్ ఫ్లయింగ్ స్క్వాడ్ కి అప్పగించి నట్లు జైనూర్ సిఐ అంజయ్య తెలిపినారు . ఈ తనిఖీల్లో సిర్పూర్(యు) ఎస్ఐ మాధవ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్రంలో 17 పార్లమెంటు స్థానాల్లో
# ఒక్కటి కూడా మాదిగలకు కేటాయించలేదు

**- మాదిగలకు ఒక్క సీటు కూడా కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ బెల్లంపల్లి పట్టణంలో ఎమ్మార్పీఎస్ రాస్తారోకో, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత**

**బెల్లంపల్లి, ఏప్రిల్ 02, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాల్లో ఒక స్థానం కూడా మాదిగ సామాజిక వర్గానికి కాంగ్రెస్ అధిష్టానం ఒక్క పార్లమెంట్ సీటు కూడా మాదిగలకు కేటాయించకపోవడం నిరసిస్తూ మంగళవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య, బెల్లంపల్లి టౌన్ ప్రెసిడెంట్ కుషనపల్లి రాయలింగు, జిల్లా నాయకుడు కలువల శరత్ మాదిగ లు మాట్లాడారు. మాల సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొమ్ముకాస్తున్నారని వారు ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని మరణించిన మాదిగ సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరని అన్యాయం చేశారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచించి మాదిగలకు రాష్ట్రంలోని ఏదో ఒక ఎస్సీ రిజర్వుడు పార్లమెంటు స్థానాన్ని కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమస్యపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి మాదిగలకు పార్లమెంట్ టికెట్ల లో ఒక పార్ల మెంట్ స్థానం కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలో నిరవధిక నిరసనలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా సీనియర్ నాయకుడు కలవల శరత్ నాయకులు కుషనపల్లి రాజలింగు, కుప్పర్తి రాయలింగు , కన్నూరి రాయలింగు ,పిడుగురాళ్ల వరుణ్ కలవల శరత్, జీలకర్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.





## మే 13 జరిగే పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి..ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య

**జైనూర్, ఏప్రిల్02, సూర్య మేజర్ న్యూస్**

మే 13 జరగబోయే పార్లమెంట్ ఎన్నికలను ఎలాంటి అల్లరిలు లేకుండా ప్రశాంత వాతావరణంలో




జరుపుకోవాలని ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య అన్నారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో జైనూర్ సిఐ అంజయ్య,జైనూర్ ఎస్సై సందీప్ కుమార్ ,సిర్పూర్–యు ఎస్సై మాధవ్ ,లింగాపూర్ ఎస్సై ప్రవీణ్ సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాకేష్ కుమార్ సీఆర్పీఎఫ్ బలగాలతో కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా అసిఫాబాద్ డిఎస్పీ మాట్లాడుతూ మే 13 జరగబోయే పార్లమెంట్ ఎన్నికలను ఎలాంటి అల్లరులు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి , ఎన్నికలకు ముందు ప్రచారంలో గానీ , ఎన్నికల రోజు కానీ , ఎన్నికల తరువాత కానీ ఎలాంటి గ్రూప్ తగాదాలు పెట్టుకోవద్దు అని , అందరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించి ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల్లో తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి పేర్కొన్నారు. గిరిజనులు నివసించే అటవీ ప్రాంత గ్రామాలలో మావోయిస్ట్ లు సంచరించే అవకాశం ఉందని, యువత కాలం చెల్లిన మావోయిస్ట్ సిద్ధాంతాలకు ఆకర్షితులు అయి వారి బంగారు భవిషత్తును నాశనం చేసుకోవద్దు అని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి, సహకరిస్తారని తెలియజేశారు. ప్రజలకు ఏ సమస్యలు ఉన్న పోలీసుల ద్వారా పరిష్కరించుకోవాలనీ, పేర్కొన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ వల్ల ప్రతి మారుమూల గిరిజన ప్రాంతాల్లో పోలీసులు అందుబాటులో ఉంటున్నారని, అపరిచిత వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలి కోరారు, పోలీసులకు వివరాలు అందించిన వారి వివరాలు రహస్యంగా ఉంచబడుతాయని పేర్కొన్నారు. యువకులు గంజాయి కు బానిస కాకుండా ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నతమైన స్థానాలకు ఎదగాలన్నారు. అలాగే గ్రామంలో ఎవరైనా గంజాయి పండించిన,అమ్మిన వారి వివరాలను పోలీసులకు అందజేయాలని అన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీలో గ్రామ అధ్యక్షుల ఎన్నిక

**లక్ష్మణ చాంద,ఏప్రిల్ 02,సూర్య మేజర్ న్యూస్:**

మండల కాంగ్రెస్ పార్టీలో ఆదివారం రోజున గ్రామ అధ్యక్షులను ఎన్నుకొన్నారు. వడ్యాల్ గ్రామంలో అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ఉపాధ్యక్షుడు మేర గోవర్ధన్ ప్రధాన కార్యదర్శి పుట్టి సాగర్ కోశాధికారి కిరణ్ ఠాగూర్ ఎన్నికయ్యారు. బోరిగాం గ్రామంలో అధ్యక్షుడు మాదస్తు భీమన్న ఉపాధ్యక్షుడు ప్రేమ్ సింగ్ ప్రధాన కార్యదర్శి నరేష్ ఎన్నికయ్యారు. బాబా పూర్ గ్రామంలో అధ్యక్షుడు తునికి నారాయణ ప్రధాన కార్యదర్శి అంజయ్య ఎన్నికయ్యారు. నర్సాపూర్ గ్రామంలో అధ్యక్షుడు ముత్యంరెడ్డి ప్రధాన కార్యదర్శి అంజయ్య ఎన్నికైనట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓడ్నాల రాజేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈటల శ్రీనివాస్, నాగేష్, శేఖర్ రెడ్డి, పోతా రెడ్డి, మల్లేష్, గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆత్రం సక్కు ను భారీ మెజారిటీతో గెలిపించండి

**ఇంద్రవెల్లి,ఏప్రిల్02,సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును అత్యధిక ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పూర్ణ చందర్ నాయక్ అన్నారు.ఆదివారం మండలంలోని కోయల్ పాండ్రి గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ప్రజల మధ్యన ఉంటూ ఎల్లవేళ సామాన్య ప్రజలకు అండంగా ఉండాలన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిందని కొనియాడారు. బిజెపి కాంగ్రెస్ పార్టీలు అధికారంలో ఉన్న ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బిఅర్ఎస్ వి జిల్లా అధ్యక్షులు ధరణి,రాజేష్,చిత్రు గ్రామస్తులు పాల్గొన్నారు.



## రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి.....ఎమ్మెల్యే కోవలక్ష్మి

### ...సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోవలక్ష్మి బీఆర్ఎస్ నాయకులు





**ఆసిఫాబాద్ ప్రతినిధి 2 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

కరువు కాలంలో తీవ్రంగా నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.రైతు సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వము పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయక సతమతమవుతోందని విమర్శించారు. పంట సాగుకు నీరు అందక ఎండిపోయిన పంటలను గుర్తించి ఎకరానికి 25 వేల రూపాయలు అందించాలని, ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని, రైతు పండించిన పంటలకు రూ. 500 బోనస్ ప్రకటిస్తామని,రైతు బంధు క్రింద ఎకరానికి కౌలు రైతులకు రూ. 15 వేలు ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు అందించలేదని దుయ్యాపట్టారు. అదేవిధంగా రైతుల కోసం నూతనంగా ఏ పథకాన్ని ప్రారంభించలేదన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ల ఆధారంగానే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వము ఉద్యోగాలకు నియామకాలు చేపడుతోందని అరోపించారు. అబద్ధపు ప్రచారాలతో గద్దెను ఎక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. అంతకుముందు బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రైతులకు పంట నష్టం,పంటల పై బోనస్ ప్రకటించాలనే డిమాండ్ల తో ఎమ్మెల్యే తో పాటు పార్టీ నాయకులు కలిసి కలెక్టరేట్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జడ్పీటిసి సభ్యుడు అరిగేలా నాగేశ్వరరావు, నాయకులు సరస్వతి, మండలాల బీఆర్ఎస్ పార్టీ జడ్పీటిసిలు, ఎంపీపీలు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గత సంవత్సరం వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న సిరాల చెరువును సందర్శించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్ ప్రతినిధి,02 ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**

గత సంవత్సరం వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న సిరాల చెరువును స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనతో మాట్లాడుతూ దెబ్బతిన్న చెరువు పునరుద్ధరణ చర్యలు వెంటనే చేపట్టాలని, ఈ చెరువు నీరే చుట్టుపక్కల 15, 20 గ్రామాల పశువులకు వేసవి తాపం తీర్చేదని, కానీ ఇప్పుడు ఈ గ్రామానికి కూడా చుక్క నీరు లేకుండా పోయిందన్నారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ సిరాల చెరువు దాదాపు 320 ఎకరాలలో విస్తరించి ఉందని, దీని ఆయకట్టు 1500 ఎకరాల వరకు ఉందని అన్నారు. చెరువులో చుక్క నీరు లేకపోవడం వలన భూగర్భ జలాలు కూడా తగ్గుతాయని, తాగునీటి కొరకు తగు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున టెండరు పూర్తి అయినప్పటికీ పనులు ప్రారంభం కాలేదని, అయినప్పటికీ ఎన్నికల సంఘానికి ప్రత్యేక వినతి చేసి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాస్, ఆర్ డి ఓ కోమల్ రెడ్డి, ఆర్ డబ్ల్యూ ఎస్ సందీప్, భైంసా ఎం ఆర్ ఓ ప్రవీణ్ కుమార్ , సంబంధిత శాఖల ఏ ఈ లు, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలకు బెల్లంపల్లి డిగ్రీ విద్యార్థులు

### - ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ఎంపిక - ఒకేసారి నాలుగు సబ్జెక్టుల నుంచి గర్వకారణం.- ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ - నేడు హైదరాబాదులో నాలుగు బృందాల పవర్ పాయింట్ ప్రజెంటేషన్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 2, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ టీ ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. కళాశాల నుంచి ఒకేసారి నాలుగు సబ్జెక్టుల నుంచి నాలుగు బృందాల విద్యార్థులు ఆయా సూపర్వైజర్ల ఆధ్వర్యంలో సమర్పించిన పరిశోధన పత్రాలకు రాష్ట్రస్థాయిలో పోటీపడే అవకాశం దక్కిందని వివరించారు.



### నేడు హైదరాబాదులో పోటీలు

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి జువాలజీ డిపార్ట్మెంట్ తరఫున అసిస్టెంట్ ప్రొఫెసర్ పీ శ్రీలత ఆధ్వర్యంలో ఒక విద్యార్థి బృందం మరియు కెమిస్ట్రీ విభాగం నుంచి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఒక బృందం మరియు ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆధ్వర్యంలో ఒక బృందం, మాథెమాటిక్స్ అధ్యాపకులు జి బానేష్ ఆధ్వర్యంలో మరొక బృందం.. మొత్తం నాలుగు బృందాలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాయి. ఈ మేరకు ఈ నాలుగు బృందాలు బుధవారం హైదరాబాదులోని రెండు చోట్ల జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నాయి. తాము ఎంచుకున్న పరిశోధన అంశాల పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనిన్నాయి.

### శుభాకాంక్షలు.. అభినందనలు

ఈ సందర్భంగా మంగళవారం ప్రిన్సిపల్ డాక్టర్ టి.ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ నాలుగు బృందాలను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఈ నాలుగు సబ్జెక్టుల సూపర్వైజర్లను మరియు విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి ఎస్ ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అభినందించారు.

## సార్వత్రిక ఎన్నికలలో భాగంగా పోలీస్ కవాతు

**లక్ష్మణ చాంద, ఏప్రిల్ 2సూర్య మేజర్ న్యూస్:**



పార్లమెంటు సార్వత్రిక ఎన్నికలలో భాగంగా మంగళవారం మామడ మండలం పరిమండల్ గ్రామం తో పాటు లక్ష్మణ చంద మండలం కనకాపూర్ గ్రామంలో సోన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. నవీన్ కుమార్ సబ్ ఇన్స్పెక్టర్లు శ్రీకాంత్, సందీప్ ఆధ్వర్యంలో పోలీస్ కవాతును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ బలగాలతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ సైనికునికి సంస్కార్ పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

**భైంసా,ఏప్రిల్ 02,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలం పుస్పూర్ గ్రామానికి చెందిన రాజారెడ్డి-లలిత దంపతుల కుమారుడు దేవేందర్ రెడ్డి దేశ సైనికుని ఉద్యోగానికి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయనను సంస్కార్ పాఠశాల కరస్పాండెంట్ ప్రకాష్ పటేల్,సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుబీర్ మండల చైర్మన్ సాప పండరి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సైనికుడు దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ చిన్ననాటినుండే ఒక లక్ష్యమంటూ ఏర్పరచుకొని వాటిని సాధించేదిశలో ప్రయత్నాలు చేయాలని విద్యార్థులకు హితువు పలికారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆకాష్,సాయికృష్ణ,మహిళ ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.



# వేసవి ఉష్ణోగ్రత దృష్ట్యా జిల్లాలో ప్రత్యేక చర్యలు

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 2 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

వేసవిలో అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలను ఎండ తీవ్రత నుండి రక్షించేందుకు జిల్లాలో అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ లతో కలిసి టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ వేసవిలో జిల్లాలో చేపట్టవలసిన కార్యక్రమాల నిర్వహణ కొరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా విద్యాశాఖ, జిల్లా గిరిజనాభివృద్ధి శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆరోగ్య, ఆశ కార్యకర్తల వద్ద వడదెబ్బకు గురైన బాధితులకు తక్షణ ఉపశమనం కొరకు ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలలలో ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు, మందులు అందుబాటులో ఉంచాలని, ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులు బయట తిరగకుండా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనుల ప్రదేశాలలో ఉపాధి కూలీల కొరకు షామియానా, త్రాగునీరు, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, వారసంతల వద్ద త్రాగునీరు, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లను ఉంచాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రతి గ్రామం, మున్సిపాలిటీలలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టడంతో పాటు బస్ స్టేషన్లు, జనాలు రద్దీగా ఉండే ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలలో పశువుల దాహం తీర్చేందుకు నీటి తొట్టెలలో ఎప్పుడు నీళ్లు ఉండేలా చూడాలని, త్రాగునీటి సమస్య అధికంగా ఉన్నచోట ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, వైద్య ఆరోగ్యశాఖ ఉప వైద్యాధికారి సుధాకర్ నాయక్, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి మందలించాడని మనస్థాపంతో విద్యార్థి ఆత్మహత్య

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 02, సూర్య మేజర్ న్యూస్.**

హైదరాబాద్ పాలిటెక్నిక్ కాలేజీలో చదువుతున్న మోహన్ కుమార్ అనే విద్యార్థి తండ్రి మందలించాడని మనస్థాపానికి లోనై సోమవారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు, వివరాల్లోకి వెళితే రామకృష్ణాపూర్ రామాలయంలో నివాసం ఉండే రామకృష్ణ తన కుమారుడిని బాగా చదువుకోవాలని చాలాసార్లు మందలించాడు. కానీ తన కుమారుడు మోహన్ కుమార్ చదువు మీద శ్రద్ధ ఉండకపోవడం వలన ఎప్పుడు ఇంట్లో ఒక రూమ్ లో కూర్చొని మొబైల్ ఫోన్ చూస్తుండేవాడు. ఈ విషయంలో తన కుమారుడిని సోమవారం మందలించడం వలన మనస్థాపానికి లోనై ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకున్నాడు .తండ్రి తలుపు తీసి చూసే సారికి మోహన్ కుమార్ ఉరేసుకొని ఉన్నాడు వెంటనే కిందకు దింపి చికిత్స నిమిత్తము ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, అప్పటికే డాక్టర్లు చనిపోయారని నిర్ధారించారు తండ్రి రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రామకృష్ణాపూర్ ఎస్సై జి.రాజశేఖర్ పేర్కొన్నారు.

# కాంటాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**శ్రీరాంపూర్, ఏప్రిల్ 2, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణిలో కాంటాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి అని సోమవారం సాయంత్రం 6:30 గంటలకు కాంట్రాక్టు కార్మిక సంఘాలు నస్పూర్ ఆఫీసులో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ మినిమమ్ వేజెస్ కార్పొరేషన్ బోర్డ్ చైర్మన్ బి జనక్ ప్రసాద్ కి, ఐ ఎన్ టి యు సి కేంద్ర నాయకులు పేరం రమేష్ అధ్యక్షత న కాంటాక్ట్ కార్మికులు కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది.అందులో కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల గూర్చి దశలవారీగా పోరాటాలు చేస్తున్నప్పటికీ కూడా అప్పుడున్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం కానీ, కాంట్రాక్టర్లు గాని, పట్టించుకున్న పాపాన పోలేదని, గత ప్రభుత్వం అనేక ప్రగల్భాలు పలికి కాంటాక్ట్ కార్మికులు అనే పదం లేకుండా చేస్తా అని, ఎన్నో మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన తర్వాత పది సంవత్సరాల కాలంలో కాంటాక్ట్ కార్మికుల ఉసెత్తని ఊసరవెల్లి టిఆర్ఎస్ ప్రభుత్వం మా జీవితాలతో చెలగాటం ఆడుకుందని, పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భరోసా వచ్చిందని మిమ్మల్ని మినిమం వేజెస్ కార్పొరేషన్ బోర్డు చైర్మన్ గా నియమించిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం పైన పూర్తిగా నమ్మకం కలిగిందని కాబట్టే మా యొక్క సమస్యలను మీ ముందు మెమోరాండం ద్వారా విన్నవించుకుంటున్నాము అని అన్నారు.మా యొక్క సమస్యలను పరిష్కరించి మాకు న్యాయం చేయగలరని వారు ఈ సందర్భంగా కోరారు.అనంతరం కాంటాక్ట్ కార్మికులు మినిమం వేజెస్ కార్పొరేషన్ అడ్వైజర్ బోర్డ్ చైర్మన్ గా నియమితులు అయినా బి జనక్ ప్రసాద్ ని పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు శుభాకాంక్షలు తెలిపినారు.ఈ సందర్భంగా బి జనక్ ప్రసాద్ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులు సంఘాల నాయకులు ఇచ్చిన వినతి పత్రాలలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని భవిష్యత్ లో కాంట్రాక్టు కార్మికులకు, విద్య వైద్యం క్వాటర్స్ సింగరేణి యాజమాన్యం అందించే విధంగా చర్యలు చేపడతామని, అందుకు ప్రభుత్వ పెద్దలతోటి సింగరేణి యాజమాన్యంతో చర్చిస్తున్నాము అని కాంటాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచే విధంగా చర్యలు చేపడతానని కాంటాక్ట్ కార్మికులకు ఈ సందర్భంగా హామీ ఇస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు, జాతీయ సమితి సభ్యులు భీమ్ రావు,కేంద్ర కమిటీ నాయకులు గరిగే స్వామి, కలవేని శ్యామ్, ఐ ఎఫ్ టి యు కాంటాక్ట్ కార్మిక సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బ్రహ్మానందం, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నర్సరీ మొక్కలు ఎండకుండా జాగ్రత్త వహించాలి

## - నిర్మల్ జెడ్పీ సీఈవో గోవింద్

**సోన్, ఏప్రిల్ 2 సూర్య మేజర్ న్యూస్:**



వేసవికాలంలో నర్సరీ మొక్కలు ఎండకుండా జాగ్రత్త వహించాలని నిర్మల్ జెడ్పీ సీఈవో గోవింద్ అన్నారు. మండలంలోని మాదాపూర్, లెఫ్ట్ పోచంపాడు గ్రామాలను సందర్శించి నర్సరీ మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో గోవింద్ మాట్లాడుతూ హరితహారం లో భాగంగా నర్సరీ మొక్కలను జాగ్రత్తగా పెంచాలని, ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నర్సరీలలో పండ్లకు సంబంధించిన మొక్కలను పెంచాలని సూచించారు. అలాగే ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, ఏపీవో మంజుల రెడ్డి, పంచాయతీ సెక్రటరీలు గోపాల్, సంగీత, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల విధులలో అనుమానాలు ఉంటే శిక్షణ తరగతులలో నివృత్తి చేసుకోవాలి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**కాగజ్ నగర్, ఏప్రిల్ 2, సూర్య మేజర్ న్యూస్:**

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధులలో ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే శిక్షణ తరగతులలో నివృత్తి చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల వివేకానంద డిగ్రీ కళాశాలలో పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), సిర్పూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దీపక్ తివారి, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారి సురేష్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులతో పాటు ప్రతి ఒక్కరు ముఖ్యమేనని, ఎన్నికల ప్రక్రియలో సంబంధిత అధికారుల సమన్వయంతో చిత్తశుద్ధితో పని చేయాలని తెలిపారు. పి. ఓ. డైరీ, 17సి పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ రోజున అవసరమయ్యే కవర్ లో సరైన సమాచారాన్ని నమోదు చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, ఈ. వి. ఎం., వి. వి. ప్యాట్లపై ఎన్నికల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండడం ముఖ్యమని తెలిపారు. శిక్షణ తరగతులలో మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను ప్రతి ఒక్కరూ ఏకాగ్రతతో నేర్చుకొని విధులలో సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## జూనియర్ లెక్చరర్ ఉద్యోగానికి ఎన్నికైన యువతికి ఘనంగా సన్మానం

**కుబీర్,ఏప్రిల్ 02,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల కేంద్రానికి చెందిన దొంతుల లింగన్న- లక్ష్మిబాయి దంపతుల చిన్నకుమార్తె దొంతల అనిత ఇటీవల విడుదలైన ఫలితాలలో జూనియర్ ఇంగ్లీష్ లెక్చరర్గా ఎంపికయిన సందర్బంగా ఆమెను కుబీర్ మండల సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ సాప పండరి శాలువాతో ఘనంగా



సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యువత అనితను ఆదర్శంగా తీసుకోని ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్డికర్ శ్రీకర్,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పేదింటి అమ్మాయి పెళ్లికి అండగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 2, సూర్య మేజర్ న్యూస్.**

నీరు పేద అమ్మాయి పెళ్లికి అండగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చేయూతనందించారు. మంచిర్యాల జిల్లాలోని ఊరు నస్పూర్ గ్రామంలో కూలి పని చేసుకుని జీవనం కొనసాగించే నిరుపేద కుటుంబానికి చెందిన యాదగిరి, రాజక్క దంపతుల కుమార్తె వివాహానికి ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం దాతల సహకారంతో వివాహానికి కావాల్సిన బీరువా, కూలర్, బియ్యం, కుర్చీలు తదితర సామాగ్రిని తన్నీరు రవికుమార్ చేతుల మీదుగా యాదగిరి, రాజక్క లకు విరాళంగా అందజేశారు. అనంతరం ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా సొసైటీ ఆధ్వర్యంలో వారికి ఏదోరకంగా సహకారం అందిస్తామని తెలిపారు. గతంలో కరోనా సమయంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేస్తూ నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. యాదగిరి, రాజక్క ల కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా యాదగిరి,రాజక్కలు వారి కుటుంబ సభ్యులు సొసైటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్ధాల ప్రభుదేవ్, మందమర్రి పట్టణాధ్యక్షుడు నదిపాట రాజు, జిల్లా కార్యదర్శి గాండ్ల సంజీవ్, సభ్యులుఎండిజావిద్‌పాషా,కాసిపేటచరణ్,సుధీర్,దెబ్బడిసాయి,రవి,సతీష్,సన్నీ తదితరులు పాల్గొన్నారు.



## త్రాగు నీటి సమస్య ఉన్నచోట ట్యాంకర్స్ ద్వారా నీటిని సరఫరా చేయాలి

**- గ్రామాలలోని ప్రజలు బావుల దగ్గరికి వెళ్లకుండా వారి ఇంటివద్దే నీటిని సరఫరా చేయాలి - సమ్మర్ యాక్షన్ ప్లాన్ రెండు రోజుల్లో పూర్తి చేయాలి - అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చే ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులకు సంబందించిన పనులను జున్ 10 లోగా పూర్తి చేయాలి - స్కూల్ డ్రెస్ మేజర్మెంట్ వారం లోగా పూర్తి చేయాలి - లేబర్ మొబలైజేషన్, పోస్టల్ పేమెంట్, పిఎంఎస్‌కె వర్క్స్, నర్సరీల పై సమీక్షించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా.**



**ఆదిలాబాదు బ్యూరో,ఏప్రిల్02,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో వేసవిలో త్రాగు నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు, అమ్మా ఆదర్శ పాఠశాల కమిటి, లేబర్‌మొబలైజేషన్, స్కూల్ డ్రెస్సెస్ స్టిచింగ్, పోస్టల్ పేమెంట్, పిఎంఎస్‌కె వర్క్ ప్రోగ్రెస్, నర్సరీల పై సోమవారం ఆర్‌డబ్ల్యూఎస్, ఎంపిడిఒ, ఇంజనీర్స్,ఎంపివో, డి పి ఓ, ఏపిఓ,ఏఈ, ఎస్‌ఈ, ప్రత్యేక అధికారులు తదితర శాఖల అధికారులతో సోమవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ వేసవిలో గ్రామాలలో నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సంబంధిత అధికారులను ఆదేశించారు.తీవ్ర నీటి ఎద్దడి ఉన్నచోట ట్యాంకర్స్ ద్వారా ఇంటింటికి నీటిని సరఫరా చేయాలని, గ్రామాల్లో ప్రస్తుతం త్రాగునీటి సరఫరా, బోర్లు, ఓపెన్ బావులు, నీటి వనరుల గురించి మండలాల వారిగా ఎంపిడివో, ఎంపీ ఓ, ఏ ఈ లను ఎక్కడెక్కడ నీటి సమస్య ఉందో అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి విషయమై పైప్ లైన్, మోటార్ల మరమ్మతులు తదితరాలు వెంటనే పూర్తి చేయాలన్నారు. త్రాగునీటి సరఫరాలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. బోరుబావులు, పాత త్రాగునీటి వనరులు పున:రుద్ధరించాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని సమ్మర్ యాక్షన్ ప్లాన్ రెండు రోజుల్లో సమర్పించాలని, ఎండ తీవ్రత ని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో నీటి సమస్య లేకుండా అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని, మిషన్ భగీరథ నీరు రాని చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, ఎండ తీవ్రత ను దృష్టిలో ఉంచుకొని ప్రజలు బావుల వద్ద కు, బయటకు రాకుండా ఇంటింటికి నీటిని సరఫరా చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు.సంబంధిత అధికారులు గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సరఫరా పై సమీక్షిస్తూ గ్రామాలలో ఎలాంటి ఇబ్బందులూ ఏర్పడకుండా క్షేత్ర స్థాయిలో నీటి లభ్యత, సరఫరాల పై పర్యవేక్షిస్తూ వుండాలని పైపులైన్ లీకేజీ లు ఉండకుండామరమ్మత్తులు చేయించాలని, అధికారులు హెడ్ క్వార్టర్ మెయింటెన్ చేయాలని ఆదేశించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులకు సంబంధించిన పనులను పూర్తి చేయాలని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మేజర్, మైనర్ మరమ్మతులు, టాయిలెట్లలను, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణ పనులు, విద్యుత్ సౌకర్యం, పెయింటింగ్ వంటి మౌలిక వసతుల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనుల గురించి కార్యాచరణ రూపొందించుకోవాలని, ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులు గుర్తించి కమిటి తీర్మానాలు చేసుకోవాలని తెలిపారు.లేబర్ మొబలైజేషన్ , నర్సరీ, స్కూల్ డ్రెస్ తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సమీక్షా సమావేశం లో ట్రైనీ కలెక్టర్ వికాస్ మహతో, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సాయన్న సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
బుధవారం 03 ఏప్రిల్ 2024

## జిల్లాలో తాగునీటి ఎద్దడి లేకుండా అవసరమైన ప్రత్యామ్నయ చర్యలు తీసుకుంటున్నాం - జిల్లా పాలనాదికారి రాజర్షి షా



**ఆదిలాబాదు బ్యూరో,02ఏప్రిల్ ,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో తాగునీటి ఎద్దడి లేకుండా అవసరమైన ప్రత్యామ్నయ చర్యలు తీసుకుంటున్నామని, గ్రామాల్లో ట్యాంక ర్ల తో నీటిని సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా పాలనాదికారి రాజర్షి షా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కి వివరించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్ని జిల్లాల కలెక్టర్లతో తాగునీరు , యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలఏర్పాటు, వేసవిలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, వేసవి కాలంలో త్రాగునీటి కి సంబందించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మిషన్ భగీరథ ద్వారా నిరందించాలని అన్నారు. త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించేందుకు మండల స్థాయిలో, గ్రామస్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. పట్టణాలలో, గ్రామాలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని , క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి, వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి కోతలు జరుగుతున్న నేపథ్యంలో అవసరమైన మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని,ఈ అంశంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు టెంట్లు ఏర్పాట్లు చేయాలని అన్నారు. వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సి.ఎం.ఆర్, రా రైస్ డెలివరీ పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకుని రావడం, అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం కల్పన వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు , క్షేత్రస్థాయిలో మరోసారి పాఠశాలలను తనిఖీ చేసి పక్కగా ప్రతిపాదనలు రూపొందించాలని సీఎస్,ప్రతి మండల స్థాయిలో పాఠశాల మౌళిక వసతుల కల్పన పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు,ఎంపీడీవో,పాఠశాల నిర్వహణ కమిటీ లో ఉన్న స్వశక్తి మహిళా సంఘాలతో వర్క్ షాప్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎండల తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో వడ దెబ్బల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ఇప్పటికే ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు నమోదు అవుతున్నాయని, ఏప్రిల్, మే నెలలో ఇదే స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని,వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని, ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కార్మికులకు అవసరమైన నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా,అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, అధికారులు, తదితరుల పాల్గొన్నారు.

## హై కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన ఎన్ఎస్యుఐ ప్రధాన కార్యదర్శి

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 2, సూర్య మేజర్ న్యూస్.**

ఇటీవల జరిగిన తెలంగాణ హై కోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన రవీందర్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన ఎన్ ఎస్ యూ ఐ ప్రధాన కార్యదర్శి గంట రాకేష్. మంగళవారం హైదరబాద్ లోని హైకోర్టు ప్రాంగణంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి గాను హై కోర్టు తెలంగాణ అసోసియేషన్ అధ్యక్ష పదవికి నలుగురు పోటీ పడగా అందులో సీనియర్ న్యాయవాది రవీందర్ రెడ్డి అత్యధికంగా 968 ఓట్లు సాధించి గెలుపొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరవింద్ పాల్గొన్నారు.




## గుర్తింపు పత్రం ఇచ్చేందుకు జాప్యమేల

### ఏఐటీయూసీ నాయకులు




**మందమర్రి టౌన్, ఏప్రిల్ 2, సూర్య మేజర్ న్యూస్.**

గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిచిన ఏఐటీయూసీ యూనియన్ కి గుర్తింపు పత్రం ఇవ్వడానికి సింగరేణి యాజమాన్యం జాప్యం చేయడం సరికాదని, గుర్తింపు పత్రం ఇచ్చేవరకు కార్మిక వర్గాన్ని కలుపుకొని ఉద్యమిస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ లు డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐటీయూసీ ఆద్వర్యంలో ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ ను సందర్శించి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి సంస్థ నిర్దేశించిన బొగ్గు లక్ష్యాన్ని అధిగమించిన సందర్భంగా కార్మిక సోదరులకు అభినందనలు తెలిపారు. సింగరేణి కార్మికులు సమిష్టిగా కృషిచేసి సంస్థకు లాభాలు తేస్తుంటే, సింగరేణి యాజమాన్యం మాత్రం కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తుందని ఆరోపించారు. ఇటీవల జరిగిన సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గెలవడం చేతకాని సిఐటియు నాయకులు ఏఐటీయూసీ, ఐఎన్టియుసి సంఘాలు కుమ్మక్కయ్యారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా సిఐటియు నాయకులు ఇలాంటి ప్రచారం మానుకోకపోతే కార్మిక క్షేత్రంలో శిక్ష తప్పదన్నారు. కోలిండియా మాదిరిగా సింగరేణిలో సైతం కార్మికులకు పెర్క్స్ పై ఇన్కమ్ ట్యాక్స్ తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వర్క్ షాప్ ఫిట్ కార్యదర్శి సిహెచ్పి శర్మ, ఏరియా నాయకులు పెద్దపల్లి బానయ్య, పారిపెల్లి రాజేశం, మస్క భూమయ్య, ఈర్ల సర్జన్, కొండ్రు వెంకటేశం, ఆంటోని దినేష్, పొన్నం శ్రీనివాస్, కే వెంకట్రావు, బొడ్డుపల్లి సదానందం, డ్రైవర్స్ యూనియన్ నాయకుడు చంద్రశేఖర్, కుమార్, ఏరియా నాయకుడు సిద్ధం లక్ష్మణ్, పత్తి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 2, సూర్య మేజర్ న్యూస్.**

ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించి, ఔరంగజేబుకు ముచ్చెమటలు పుట్టించిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మడిపల్లి వెంకటేశ్వర గౌడ్ లు అన్నారు. పట్టణంలోని రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో మంగళవారం పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించి, 315వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 17వ శతాబ్దంలో దక్కన్ గడ్డపై మొదటిసారిగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. 12 మందితో ఉన్న తన సైన్యాన్ని 12వేల మందితో భారీ సైన్యాన్ని తయారు చేసిన ఘనత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు దక్కుతుందని, పేదల పెన్నిధి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు రంగు రవీందర్ గౌడ్, వీరగోని భాస్కర్ గౌడ్, బండారి రాజ్ కుమార్ గౌడ్ నోముల పోశం గౌడ్, గొడిసెల రాజయ్య గౌడ్, కత్తి నరసయ్య గౌడ్, తాళ్లపల్లి గంగ గౌడ్, జగదీష్ గౌడ్, పంజాల రాజా గౌడ్, తిరుపతి గౌడ్, వెంకా గౌడ్, కనకయ్య గౌడ్, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటి కొరకు తగు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి
### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**నిర్మల్ ,ఏప్రిల్ 2, సూర్య మేజర్ న్యూస్**

గత సంవత్సరం వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న సిరాల చెరువును స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనతో మాట్లాడుతూ దెబ్బతిన్న చెరువు పునరుద్ధరణ చర్యలు వెంటనే చేపట్టాలని, ఈ చెరువు నీరే చుట్టుపక్కల 15, 20 గ్రామాల పశువులకు వేసవి తాపం తీర్చేదని, కానీ ఇప్పుడు ఈ గ్రామానికి కూడా చుక్క నీరు లేకుండా పోయిందన్నారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ సిరాల చెరువు దాదాపు 320 ఎకరాలలో విస్తరించి ఉందని, దీని ఆయకట్టు 1500 ఎకరాల వరకు ఉందని అన్నారు. చెరువులో చుక్క నీరు లేకపోవడం వలన భూగర్భ జలాలు కూడా తగ్గుతాయని, తాగునీటి కొరకు తగు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున టెండరు పూర్తి అయినప్పటికీ పనులు ప్రారంభం కాలేదని, అయినప్పటికీ ఎన్నికల సంఘానికి ప్రత్యేక వినతి చేసి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాస్, ఆర్ డి ఓ కోమల్ రెడ్డి, ఆర్ డబ్ల్యూ ఎస్ సందీప్, భైంసా  ఎం ఆర్ ఓ ప్రవీణ్ కుమార్ , సంబంధిత శాఖల ఏ ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

## గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ వర్ధంతి



**నిర్మల్ ఏప్రిల్ 2, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మల్ రూరల్ మండలం అక్కాపూర్లోని రేణుక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి సభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఇందులో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, మోకు దెబ్బ జాతీయ అధ్యక్షుడు నర్సాగౌడ్ ఉన్నారు.

## ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి: ఎస్ ఎఫ్ ఐ

**నిర్మల్ ఏప్రిల్ 2, సూర్య మేజర్ న్యూస్**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ) నిర్మల్ జిల్లా 4వ మహాసభలు జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వం విఫలం చెందుతుందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యశాఖ మంత్రిని నియమించాలన్నారు. రానున్న రోజుల్లో మరింత విద్యార్థి ఉద్యమాన్ని బలోపేతం చేసి విద్యాభివృద్ధికి కృషిచేస్తామన్నారు.




## సైబర్ క్రైంలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి..ఎస్సై రాజశేఖర్




**మందమర్రి టౌన్, ఏప్రిల్ 2, సూర్య మేజర్ న్యూస్.**

నేటి కాలంలో సైబర్ క్రైంలు అధికమవుతున్నాయని, వాటి పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మందమర్రి సర్కిల్ ఎస్సై శివనీతి రాజశేఖర్ విద్యార్థులకు సూచించారు. సోమవారం మందమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ క్రైం, ట్రాఫిక్ నిబంధనలు, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో, షీ టీం, డ్రగ్స్ వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి ఎస్సై శివనీతి రాజశేఖర్ హాజరై మాట్లాడుతూ యువతి, యువకులు సెల్‌ఫోన్స్, ల్యాప్‌టాప్స్‌లలో ఇంటర్నెట్‌ను విపరీతంగా వినియోగిస్తున్నారని, ఇలా వినియోగించే వారు ఎక్కువగా సైబర్ క్రైం బారిన పడుతున్నారని , తప్పకుండా వీరందరికి సైబర్ క్రైం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆన్‌లైన్‌లో లాటరీ వచ్చిందని, కూపన్స్ వచ్చాయని సైబర్ నేరగాళ్లు మోసం చేస్తూ ఉంటారని, ప్రస్తుతం సైబర్ క్రైం నేరగాళ్లు అవలంబిస్తున్న పద్ధతులను విద్యార్థులు తెలుసుకోవాలని కోరారు. ప్రజలు ఎవరైనా ఎటువంటి సైబర్ నేరానికి గురైనా వెంటనే సైబర్ టోల్ ఫ్రీ నంబర్ 1930కి సంప్రదించాలని, వెంటనే పోగొట్టుకున్న డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. సైబర్ నేరాల గురించి విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, ఇంటి వద్ద వారి ఇరుగు పొరుగువారికి కూడా అవగాహన కల్పించాలని సూచించారు. మహిళల పై జరిగే నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, విద్యార్థులు ఎవరి నుండైన ఇబ్బందులకు గురైనప్పుడు, ఎవరైనా అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులతో, కుటుంబ సభ్యులతో, ఉపాధ్యాయులతో పంచుకోవాలని, అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, పద్మ షీ టీం సిబ్బంది, కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, హోమ్ గార్డ్ శ్రావణ్, పోలీస్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల స్థలాన్ని పరిశీలించిన ఎంపిడిఓ




**మందమర్రి టౌన్, ఏప్రిల్ 2, సూర్య మేజర్ న్యూస్.**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనుల స్థలాన్ని సందర్శించిన మండల ఎంపిడిఓ నోటంకి రాజేశ్వర్. మంగళవారం మందమర్రి మండలంలోని పులిమడుగు, బొక్కలగుట్ట గ్రామపంచాయతీలలో  ఉపాధి హామీ పథకం పనులను ఎంపిడిఓ రాజేశ్వర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఉపాధి హామీ కూలీలకు తగు సలహాలు సూచనలు చేశారు. పులిమడుగు గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద చేపడితే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం బొక్కలగుట్ట గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా  ఆయన ఉపాధి హామీ సిబ్బందికి, కూలీలకు తగు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ రజియా సుల్తానా, ఈసి రఘు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఆయా గ్రామ పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

